పాటల పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

తెలుగు యూనివర్సిటీ, జనవరి 23 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగీతం, సాహిత్యం, నృత్యం తదితర కళా ప్రక్రియలలో విద్యార్థులు, యువతీయువకులను ప్రోత్సహిస్తూ వారిలో దేశభక్తిని పెంపొందించాలనే లక్ష్యంతో జనవరి 25న బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో పోటీలను నిర్వహిస్తున్నట్లు స్ఫూర్తి మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ డైరక్టర్, ప్రముఖ టీవీ కొరియోగ్రాఫర్ ఈ. సూర్యతేజ సుభ్రాంత్ మాస్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సాహిత్య ప్రక్రియలో కవితలు, నానీలు, మినీ కథలు, సంగీతం ప్రక్రియలో కర్ణాటక, హిందుస్తానీ, శాస్త్రీయ సంగీతం, లైట్ మ్యూజిక్, త్యాగరాజ, అన్నమాచార్య కీర్తనలు, దేశభక్తి గీతాలు, భజన, జానపద, సినిమాపాటలు, నృత్య ప్రక్రియలో కూచిపూడి, భరతనాట్యం, ఆంధ్రనాట్యం, పేరిణి, కథక్, జానపద, ఫిలింతో పాటు వెస్టన్, సోలో, డ్యూయెట్, డబుల్స్, గ్రూప్, మిమిక్రీ, మ్యాజిక్, ఏకపాత్రాభినయం, కరాటే, కుంగ్‌ఫు, మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్‌లో భాగంగా గిటార్, కీ బోర్డు, డ్రమ్స్, తబలా, మృదంగం, హార్మోనియం, వయొలిన్ తదితర అంశాలలో ఔత్సాహిక కళాకారులకు పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గలవారు 9652347207నెంబర్‌లో సంప్రదించి జనవరి 24లోపు పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

స్థానికుల సమస్యల పరిష్కారానికి చర్యలు

డివిజన్‌లో నెలకొన్న స్థానికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అంబర్‌పేట కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. గురువారం డివిజన్‌లోని పటేల్‌నగర్‌లో పర్యటించి స్థానికులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. అంతర్గత రహదారి పాడై ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే తన స్వంత ఖర్చుతో రహదారి మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు. బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

– గోల్నాక, జనవరి 23

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

నాంపల్లి నియోజకవర్గంలోని వివిధ డివిజన్‌లకు చెందిన 74 మంది లబ్ధిదారులకు రూ.31, 60,500 విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను గురువారం ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాఫర్‌ఖాన్, షేక్ ఖాసీం పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జనవరి 23

సందేశాత్మక నాటక రచనలు మరిన్ని రావాలి

కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న కేవీ రమణాచారి

తెలుగు యూనివర్సిటీ, జనవరి 23 : సమాజానికి సందేశాన్ని అందించే నాటక రచనలు మరిన్ని రావాలని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కేవీ రమణాచారి ఆకాంక్షించారు. నాటక ప్రదర్శనలను టికెట్ కొని వీక్షించి రచయితలను, కళాకారులను ప్రోత్సహించాలని నాటకప్రియులకు ఆయన పిలుపునిచ్చారు. సరసిజ థియేటర్ ఫర్ ఉమెన్, రసరంజని సంయుక్తాధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి అత్తలూరి విజయలక్ష్మి రచించిన 'నిన్నే పెళ్లాడతా' హాస్య నాటిక ప్రదర్శన పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో గురువారం సాయంత్రం జరిగింది. అత్తలూరి విజయలక్ష్మి కలం నుంచి జాలువారిన హాస్య నాటిక 'నిన్నే పెళ్లాడతా' ఆడపిల్లలను భారంగా భావించిన రోజుల నుంచి స్వతంత్రంగా జీవిస్తూ సమాజంలో తాము పురుషులకంటే ఏమి తీసిపోమని నిరూపిస్తూ సాగే ఈ నాటకం ప్రస్తుతం సమాజంలోని పరిస్థితులకు అద్దంపడుతూ ఆలోచింపజేసింది. కార్యక్రమాన్ని ప్రారంభించిన విశ్రాంత ఐఏఎస్ డాక్టర్ కేవీ రమణాచారి, నాటకరంగ ప్రముఖులు ఆచార్య డి.ఎస్.ఎన్. మూర్తి, బుర్రా సాయిమాధవ్, దివాకర్‌బాబు, డాక్టర్ విజయభాస్కర్, డాక్టర్ మధుచిత్తరువు పాల్గొని రచయిత్రి విజయలక్ష్మి రచనాశైలిని కొనియాడి కళాకారులను సత్కరించారు. ఈ సందర్భంగా అత్తలూరి అనసూయ స్మారక పురస్కారం కింద నటి మంజు భార్గవికి రుప పదివేల నగదు, ప్రముఖ రచయిత్రి లక్ష్మీరాఘవ స్మారక పురస్కారాన్ని దర్శకులు డాక్టర్ హోళగుండి రామ్మోహన్‌కు, ప్రముఖ సాహితీవేత్త జయంతి లక్ష్మి స్మారక పురస్కారం నండూరి సుందరి నాగమణికి ప్రదానం చేశారు.

గురువందనం

రవీంద్రభారతి : తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ సమర్పణలో ఆల్ ఎంఏ నవ హృదయ రాగం అభినందనలతో ప్రముఖ సంగీత దర్శకులు కొమాండూరి రామాచారి పుట్టిన వేడుకల సందర్భంగా గురువందనం కార్యక్రమం రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారుడు, డాక్టర్ కేవీ రమణాచారి విచ్చేసి రామాచారిని సత్కరించారు. సాహితీవేత్త వోలేటి పార్వతీశం, చంద్రశేఖర్ గొర్తి, రవికుమార్, ఎంకే రాము, సాయిబాబ పాల్గొన్నారు.

రామాచారిని సత్కరిస్తున్న కేవీ రమణాచారి

సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీష్‌రావును అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బి.వెంకటరెడ్డి, నాయకుడు మిర్యాల శ్రీనివాస్ గురువారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. – అంబర్‌పేట, జనవరి 23

అందరికీ అండగా బీఆర్ఎస్ పార్టీ

నాంపల్లి నియోజకవర్గం మెహిదీపట్నం పద్మనాభనగర్ కాలనీ సమీపంలోని నందినగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జహంగీర్ ఆహ్వానం మేరకు గురువారం తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి నందినగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో బీఆర్ఎస్ తిరిగి అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇర్ఫాన్ ఉన్నారు.

– మెహిదీపట్నం, జనవరి 23

నేడు బడ్జెట్ పాఠశాలల సంఘం ఆవిర్భావం

కాచిగూడ, జనవరి 23 : నేడు బడ్జెట్ పాఠశాలల సంఘాన్ని తుర్కంజల్‌లోని శుభం కన్వెన్షన్ హాల్లో ఆవిర్భావించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర నాయకుడు శేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, భరత్‌కుమార్, మీనేందర్‌రావు తెలిపారు. గురువారం కాచిగూడలో మాట్లాడుతూ.. ఈ అవిర్భావ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, ఏఐసీసీ కోఆర్డినేటర్ కత్తి వెంకటస్వామి,హర్షవర్ధన్‌రెడ్డి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జసత్యంతో పాటు మేధావులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, న్యాయవాదులు, డాక్టర్లు, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, కుల సంఘాలు, మహిళా, యువజన, విద్యార్థి నేతలు పాల్గొంటారని వారు చెప్పారు.

విజయ్‌నగర్‌కాలనీలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ప్రజల శాంతిభద్రతల కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని హుమాయూన్‌నగర్ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్ అన్నారు. దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ ఆదేశాలతో ఆసిఫ్‌నగర్ డివిజన్ ఏసీపీ విజయ్ శ్రీనివాస్ నేతృత్వంలో గురువారం సాయంత్రం హుమాయూన్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయ్‌నగర్ కాలనీ, ఫిరోజ్ గాంధీనగర్, హుమాయూన్‌నగర్. తాజ్‌నగర్ ప్రాంతాలలో ఇన్‌స్పెక్టర్ మల్లేశ్ ఆధ్వర్యంలో ఆర్ఎఎఫ్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాస్ రెడ్డి, దీక్షిత్ రెడ్డి, నర్సింహారావు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జనవరి 23

టీటీఏ నూతన కార్యవర్గం ఎన్నిక

టీటీఏ నూతన కార్యవర్గ సభ్యులు

తెలుగుయూనివర్సిటీ, జనవరి 23 : మన తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్(టీటీఏ) నూతన కార్యవర్గం గురువారం ఎన్నికైంది. అధ్యక్షుడుగా నవీన్‌రెడ్డి మలిపెద్ది, సభ్యులుగా డాక్టర్ నరసింహారెడ్డి దొంతిరెడ్డి, కవితారెడ్డి, సహోదర్ పెద్దిరెడ్డి, డాక్టర్ దివాకర్ జంధ్యం, శివారెడ్డి కొల్ల, మనోహర్ బొడ్కె, ప్రదీప్ మెట్టు, సురేశ్‌రెడ్డి వెంకన్నగిరి, నిశాంత్ సిరికొండ, అమిత్‌రెడ్డి సురకంటి, గణేశ్‌మాధవ్ వీరమనేని, స్వాతి చెన్నూరి, ఉషారెడ్డి మన్నం, సంతోష్ గంటారం, నరసింహ పెరుక, కార్తిక్ నిమ్మల, శ్రీకాంత్‌రెడ్డి గాలి, అభిలాష్‌రెడ్డి ముదిరెడ్డి, మయూర్ బండారు, రంజిత్ క్యాతం, అరుణ్‌రెడ్డి అర్కల, రఘునందన్‌రెడ్డి అలుగుబెల్లి, దిలీప్ వాస, ప్రదీప్ బొద్దు, ప్రభాకర్ మదుపాటి, నరేంద్ర దేవరపల్లి, ప్రవీణ్ సామల, ప్రవీణ్ చింత, నరేశ్ బైనగిరి, వెంకట్ అన్నపరెడ్డి నియమితులయ్యారు. కొత్త కార్యవర్గానికి టీటీఏ వ్యవస్థాపకులు డాక్టర్ పైళ్ల మల్లారెడ్డి, సలహామండలి చైర్మన్ డాక్టర్ విజయపాల్‌రెడ్డి, కో చైర్మన్ డాక్టర్ మోహన్‌రెడ్డి పాటలోల్ల, సభ్యులు భరత్‌రెడ్డి మాదాది, మాజీ అధ్యక్షుడు వంశీరెడ్డి కంచరకుంట్ల అభినందనలు తెలిపారు.

ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌ను కలిసిన టీఎన్జీఓ నేతలు

ట్రాన్స్‌పోర్టు కమిషనర్ కె.సురేంద్రమోహన్, జేటీసీ చంద్రశేఖర్‌గౌడ్‌లను గురువారం టీఎన్టీఓ అధ్యక్షుడు ఎం.జగదీశ్వర్, కార్యదర్శి ముజీబ్ తదితరులు కలిసి పెండింగ్‌లో ఉన్న పలు కేసుల విషయంలో చర్చించి పరిష్కరించేవిధంగా కృషి చేయాలని కోరారు.

– సుల్తాన్‌బజార్

ముగిసిన స్వామివివేకానంద జయంత్యుత్సవాలు

తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి ముగింపు ఉత్సవాలు నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం జరిగాయి. ఈ సందర్భంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన పలువురికీ జాతీయ ఐక్యత అవార్డులను ప్రదానం చే సత్కరించారు. సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఓయు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.కుమార్, హైకోర్టు పూర్వ న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నారాయణ, సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఎన్.బాలాచారి, సంఘసేవకుడు కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, డాక్టర్ ప్రేమ్‌చంద్ పాల్గొని స్వామి వివేకానంద వ్యక్తిత్వాన్ని తమ ప్రసంగంలో కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థినులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

– తెలుగు యూనివర్సిటీ, జనవరి 23

ఎస్సీ వర్గీకరణ సంఘీభావ సభ పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాంపల్లి కోర్టుల న్యాయవాదులు

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, జనవరి 23 (నమస్తే తెలంగాణ) : సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ ఈ నెల 25న సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయనున్న ఎస్సీ వర్గీకరణ సంఘీభావసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సభకు నాంపల్లి క్రిమినల్ కోర్టులకు చెందిన న్యాయవాదులు గురువారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కో-కన్వీనర్ కొమ్ము ప్రవీణ్ మాట్లాడుతూ.. శనివారం నాడు ఏర్పాటు చేయనున్న సంఘీభావ సభకు నాంపల్లి కోర్టులకు చెందిన న్యాయవాదులు మద్దతు ప్రకటించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిగణలోకి తీసుకుని తెలంగాణ ప్రభుత్వం తక్షణం ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ సభను ఏర్పాటు చేయనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నాంపల్లి బార్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శులు బాల్‌రాజ్‌గౌడ్, షావుకారి శ్రీనివాస్, గ్రంథాలయ కార్యదర్శి దయాకర్, డిఫెన్స్ కౌన్సిల్ అడ్వకేట్ డి.అనంతరఘు, జాక్ కార్యదర్శి వేంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న టీపీఆర్పీ రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్

రవీంద్రభారతి, జనవరి 23: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచిన ఆరుగ్యారంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ (టీపీఆర్పీ)రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్ ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ అవినీతి దోపిడీకి వ్యతిరేకంగా తమ పార్టీ యువతను రాజకీయాల్లోకి వచ్చేలా ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు.గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో పలువురు పార్టీ ప్రతనిధులతో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ తమ పార్టీ సామాజిక న్యాయం, శాంతి, సమానత్వం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. తుక్కుగూడలో ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రియల్ వ్యాపారులను, బడాకాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయలు కట్టబెట్టి దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. పేద ప్రజల పిల్లల చదువులకు ఫీజు బకాయిలు చెల్లించకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను చదువు కు దూరం చేస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తూ ఎస్సీ, ఎస్సీ, బీసీలను రాజకీయంగా అణుగదొక్కుతున్నారని తెలిపారు. తక్షణమే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, అర్హులకు రేషన్‌కార్డులు, ఇందరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. మేకల సారయ్య, రమేష్, మల్లేషం పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న సైబర్ సెక్యూర్టీ సీటీఓ జి.వినోద్‌బాబు

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

అబిడ్స్, జనవరి 23 : సైబర్ నేరాల పట్ల విద్యార్థులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని సైబర్ సెక్యూరిటీ సీటీఓ జి. వినోద్‌బాబు అన్నారు. ఈ మేరకు అబిడ్స్‌లోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాల పట్ల విద్యార్థులు, వారి తల్లి దండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు బి. వినోద్ బాబు సీనియర్ సైకాలజిస్ట్ జాన్ హేమంత్‌కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ షాజహాన్ అంటోని పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాలను ఏ విధంగా అరికట్టాలి వారి పట్ల ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి అని పలు అంశాల పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వినోద్‌బాబు మాట్లాడుతూ.. ఫోన్‌లో స్నాప్ చాట్, ఇన్‌స్టాగ్రామ్, ఫ్రీ ఫైర్, పబ్జి, ఫేస్‌బుక్ వంటి గేమ్‌లను ఆడుతున్న విద్యార్థులను ట్రాప్ చేసి మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఫోన్‌లు ఇవ్వవద్దని అదే విధంగా తమ పర్సనల్ అకౌంట్‌లను కూడా వారికి చెప్పవద్దని ఆయన సూచించారు. అనుకోని ఘటనలో విద్యార్థులు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకుంటే వెంటనే విద్యార్థులు, తల్లిదండ్రులు GOV.IN వెబ్ సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. సీనియర్ సైకాలజిస్ట్ జాన్ హేమంత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఫోన్‌లకు దూరంగా ఉండాలని అన్నారు.

రోడ్డు భద్రతా మాసోత్సవాలు

నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో గురువారం మెహిదీపట్నం పశ్చిమ మండలం ఆర్టీవో కార్యాలయం అధికారుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫ్‌నగర్ తహసీల్దార్ జ్యోతి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. విద్యార్థులు ట్రాఫిక్ నియమనిబంధనలను అందరికీ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో ఎంవీఐ సి.శ్రీనివాస్ రావు, ఏఎంవీఐలు అఖిల తదితరులు పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, జనవరి 23

గ్రంథాలయాన్ని సందర్శించిన ఉపేందర్‌రెడ్డి

ఓల్డ్ నల్లకుంట శాఖ గ్రంథాలయాన్ని నగర గ్రంథాలయ చైర్మన్ కె.ఉపేందర్‌రెడ్డి గురువారం సందర్శించారు. గ్రంథాలయంలో పాఠకులకు కావాల్సిన అవసరాలు, సౌకర్యాలను గ్రంథపాలకుడు వినయ్‌ని అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో పాఠకులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. హైదరాబాద్ నగర గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ తదితరులు పాల్గొన్నారు. – అంబర్‌పేట, జనవరి 23

సన్మానం

గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ తలారి మల్లేశ్‌ముదిరాజ్, వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, డైరెక్టర్‌లను రిటైల్ ఫ్లవర్ వెండర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ హైదరాబాద్ ప్రతినిధులు సన్మానించారు. మార్కెట్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ ఉమర్, ప్రధాన కార్యదర్శి కేడీ దినేశ్, ఉపాధ్యక్షుడు ఖదీర్ అలీ, అశోక్, కోశాధికారి కమాల్ ఖాన్, సయ్యద్ ముక్తార్ సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కేడీ దినేశ్ మార్కెట్ యార్డులో వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను చైర్మన్‌కు వివరించారు

– అబిడ్స్, జనవరి 23

అఖిల భారత యాదవ సంఘం జాతీయ అధ్యక్షుడుగా చింతల రవియాదవ్, జనరల్ సెక్రటరీగా ఆర్. లక్ష్మణ్ నూతనంగా ఎన్నికైనందున శుభాకాంక్షలు తెలిపిన కార్వాన్ కార్పొరేటర్ మండగిరి స్వామియాదవ్.

– కార్వాన్

ఆదివారం లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ముగించండి

అంబర్‌పేట, జనవరి 23 : ఆదివారం లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ముగించాలని అంబర్‌పేట సర్కిల్ డీసీ మారుతీ దివాకర్ సిబ్బంది, అధికారులకు సూచించారు. గురువారం సర్కిల్ కార్యాలయంలో సర్వే సిబ్బంది, నోడల్ అధికారి, డివిజన్ల ఇన్‌చార్జిలతో డీసీ సమావేశమయ్యారు. కొన్ని రోజులుగా సర్వే నత్తనడకన సాగుతుండడంతో సర్వేపై సమీక్ష నిర్వహించారు. సీరియస్‌గా తీసుకొని సర్వేను వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. మొత్తం 44,545 దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 31వేల చిల్లర పూర్తయ్యాయని అంటే 70శాతం సర్వే పూర్తయిందని చెప్పారు. 81 మంది సర్వేలో పాల్గొంటున్నారని, ఇప్పటి వరకు సివిల్ సప్లయ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొనేదని, కేవలం జీహెచ్ఎంసీ సిబ్బంది మాత్రమే సర్వేలో పాల్గొంటున్నారని చెప్పారు. సర్వే చేపట్టిన తర్వాత చెకింగ్ కోసం సూపర్ చెక్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి వంద మందిలో 5 మందిని సూపర్ చెక్ చేస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఈ సర్వేను ముగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీపీవో రజిత, ఏఎంసీ రవీందర్, శివ తదితరులు పాల్గొన్నారు.

జంబోరి క్యాంప్‌నకు లక్ష్మణ్‌నాయక్ ఎంపిక

కాచిగూడ,జనవరి 23: ఈ నెల 28 నుంచి ఫిబ్రవరి 3 వరకు తమిళనాడులోని తిరుచిరాపల్లిలో నిర్వహించే జాతీయ డైమండ్ జూబ్లీ జంబోరి భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ శిక్షణ శిబిరానికి కాచిగూడ ప్రభుత్వ హైస్కూల్ పీఈటీ వి. లక్ష్మణ్‌నాయక్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం లక్ష్మణ్‌నాయక్‌ను హైస్కూల్ హెడ్‌మాస్టర్ కె.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు.

రేపటి నుంచి ఆలిండియా మెగా చెస్ టోర్నమెంట్

అబిడ్స్, జనవరి 23 : వరాస్ చెస్ అకాడమీ రెండవ ఇండియా మెగా చెస్ టోర్నమెంట్‌ను జనవరి 25వ తేదీన పాటిగడ్డలోని జీహెచ్ఎంసీ మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు వరాస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు, చీఫ్ కోచ్ వి.రాఘవ శ్రీవాత్సవ్ అన్నారు. జనవరి ఒకటవ తేదీ 2010 సంవత్సరాల తరువాత జన్మించిన వారు ఈ పోటీలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. ఈ పోటీలలో విజేతలకు రూ. 75 వేల నగదుతో పాటు 50 ట్రోఫీలను అందజేయనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 7396847937, www.varaschessacademy.comay సంప్రదించాలని కోరారు.

నేడు గేమ్స్ అండ్ స్పోర్ట్ స్మీట్

అబిడ్స్, జనవరి 23: సరోజిని నాయుడు వనిత ఫార్మసి మహా విద్యాలయ కళాశాలలో శుక్రవారం ఇంటర్ కాలేజ్ గర్ల్స్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందని ఎగ్జిబిషన్ సొసైటీ స్పోర్ట్స్ కమిటీ సలహాదారు అనిల్ స్వరూప్ మిశ్రా, కన్వీనర్ మంజిత్ రెడ్డి అన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ వాలంటీర్స్ కన్వీనర్ హనుమంతరావుతో పాటు స్పోర్ట్స్ మీట్ ఏర్పాట్లను వారు పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ ఈ స్పోర్ట్స్ మీట్‌లో విద్యార్థినులకు పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. స్పోర్ట్స్ మీట్‌ను ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు కాసోజి నిరంజన్ ప్రారంభిస్తారని, విజేతలకు సొసైటీ కోశాధికారి డాక్టర్ బి. ప్రభాశంకర్ బహుమతులను ప్రదానం చేస్తారని వివరించారు.

అర్హులకు 'డబుల్' ఇండ్లు ఇవ్వాలి

జీహెచ్ఎంసీ సర్కిల్-14 కార్యాలయంలో గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఆనంద్‌కుమార్‌గౌడ్

అబిడ్స్, జనవరి 23 : ఆహార భద్రత కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ వెంటనే ఆహార భద్రత కార్డులు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు ఎం. ఆనంద్ కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన స్థానికులతో కలిసి అబిడ్స్‌లోని జీహెచ్ఎంసీ సర్కిల్-14 కార్యాలంలో అధికారులను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. ఏడాది క్రితం ప్రజా పాలనలో దరఖాస్తు చేసినప్పటికీ ఆహార భద్రత కార్డుల కోసం తిరిగి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారని, దరఖాస్తు చేసుకోవడానికి అధికారులను సంప్రదిస్తే దరఖాస్తులు లేవని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించాలని డిమాండ్ చేశారు.

అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి

కాచిగూడ, జనవరి 23: తెల్ల రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదలందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని కాచిగూడ డివిజన్ బీ